This question paper contains **4+2** printed pages]

*Your Roll No*..........................

**4524**

**B.A. (Programme)/I** **C**

TELUGU (A)—Paper I

(Skills of Language Use and History of Telugu Language)

(Admissions of 2004 and onwards)

*Time* : 3 *Hours* *Maximum Marks* : 75

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. తెలుగు భాష తీపిదనాన్ని వివరించండి. 18

లేదా

తెలుగువారి హాస్యప్రియత్వాన్ని పరిశీలించండి.

2. తెలుగుదనం తీపతెన్నుల స్వరూపాన్ని ఆవిష్కరించండి. 17

లేదా

తెలుగు జాతి సంస్కృతిచరిత్రలో మహిళల పాత్రను వివరించండి.

3. మీరు చదువుతున్న తెలుగు వారపత్రికలో వస్తున్న రచనల మంచి చెడ్డలను గూర్చి సంపాదకునికి లేఖ వ్రాయండి. 15

P.T.O.

లేదా

అన్నా హజారే అవినీతి నిర్మూలనోద్యమాన్ని గురించి మీ మిత్రునికి ఒక లేఖ వ్రాయండి.

4. ఈ క్రింది జాతీయాలు లేదా సామెతలలో ఐదింటిని వివరించండి: 5

(i) ఏటికి ఎదురీదటం

(ii) గోడకు వేసిన సున్నం

(iii) ఎముక లేని నాలుక ఏమైనా అంటుంది

(iv) కోటికి పడగెత్తటం

(v) ఆకలి రుచి యెఱుగదు

(vi) నోపిదురద

(vii) వెదుకబోయిన తీగ, కాలికి తగిలినట్లు

(viii) జిహ్వాకొక రుచి పుఱ్ఱెకొక బుద్ధి

5. రెండు పారిభాషిక పదాలను వివరించండి: 5

(i) పురాణము

(ii) విమర్శ

(iii) యతిప్రాసలు

(iv) నాయిక

6. ఈ క్రింది ప్రస్తావికను చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి: 15

శ్రీ బంకించంద్ర ఛటర్జీ వంగభూమిలో 26 జూన్ 1838న అవతరించిన భారతజాతీయ మహాపురుషులు. సంప్రదాయ కుటుంబంలో జన్మించినా వేదవిద్యలతోపాటు సంస్కృత భాషా సాహిత్యాలను, వంగ-ఆంగ్లాదులను, పర్షియన్‌ను చదువుకొన్నారు. తన సమకాలంలోని ప్రభావాలన్నింటినీ పరిశీలించి, ఆత్మీయ వ్యక్తిత్వాన్ని సంతరించుకొని ప్రతివిషయంలోనూ తనదైన ఆలోచనాముద్రను రూపొందించుకొన్నారు. ఆర్యసమాజం, రామకృష్ణ పరమహంస ఆధ్యాత్మికోద్యమం, బ్రహ్మసమాజంలోని ఏకేశ్వరోపాసన భారతీయుల తత్త్వచింతనలో మిళితమైన తీరుతెన్నులను పరిశీలించి, సనాతన సంప్రదాయాన్ని పునరుజ్జీవింపజేయాలని నిశ్చయించుకొన్నారు. ఈస్టిండియా కంపెనీ

ఇంగ్లీషు రాణి ఏలుబడిలోకి మారటాన్ని చూశాక పరప్రభుత్వంపైని తిరుగుబాటు తప్పదని గ్రహించారు. ఝాన్సీ లక్ష్మిబాయి నేతృత్వంలో సాగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం విఫలమైనాక భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన రచించిన 'ఆనందమఠం', 'దుర్గేశనందిని' మొదలైన నవలల్లో ఈ వాతావరణనేపథ్యాన్ని చిత్రీకరించటానికి కారణం ఇదే.

అదే సమయంలో న్యాయస్థానాలలో భారతీయులను ఉన్నతోద్యోగులుగా తీసుకోవాలన్న ఆందోళన ఉద్ధృతమైంది. భారతీయ భాషాపత్రికలపై బ్రిటిష్ ప్రభుత్వం ఆంక్షలను విధించసాగింది. దేశ భౌతికపరిస్థితులలో మార్పులు లేకపోవటం, జమీందారులు ప్రజల భవితవ్యాన్ని విదేశీపాలకుల చేతిలో ఉంచటం, పన్నులు వసూలు చేయటం తప్ప సంక్షేమ కార్యక్రమాలను చేపట్టకపోవటం ఆయనకు

తీవ్రమైన ఆగ్రహాన్ని కలిగించాయి. ఆదర్శాలన్నింటినే కోల్పోతున్న జాతిలో చైతన్యాన్ని కలిగించేందుకు 'ఆనందమఠం' నవలలో సంతానుల తిరుగుబాటును సంకల్పించి, ఆ కల్పనాశిల్పానికి దోహదంగా అజరామరమైన 'వందే మాతరం' గీతాన్ని విరచించారు.

బంకించంద్ర ఛటర్జీ ఆదర్శాలన్నే 'సుజలాం సుఫలాం మలయజశీతలాం, సస్యశ్యామలాం మాతరం, వందే మాతరం' అన్న ఆ దివ్యగీతికలో నినదించాయి. ఆ నినాదం భారత దేశీయ జాతీయోద్యమానికి ప్రార్థనాగీతమై ఆసేతుశీతాచలం ప్రతిధ్వనించింది.

ప్రశ్నలు

1. బంకించంద్ర ఛటర్జీ స్వతంత్ర వ్యక్తిత్వానికి దారితీసిన ఉద్యమాలేవేవి?

2. ఆయన భావోద్వేగానికి కారణమేవధ్యాన్ని మీ మాటలలో వివరించండి.

3. 'వందే మాతరం' గీతరచనకు ప్రేరక శక్తులను పరిశీలించండి.

4. ఈ క్రింది పదాల అర్థాలను వ్రాయండి:

   (a) చైతన్యం

   (b) తత్త్వచింతన

   (c) సంప్రదాయకుటుంబం

   (d) తిరుగుబాటు

5. ఈ ప్రస్తావికకు ఒక మంచి శీర్షికను నిర్ణయించండి.